దేవాలయాల అభివృద్ధికి సహకారమందిస్తా

జిన్నారం(పటాన్‌చెరు): దేవాలయాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని చిటుకుల్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నేత నీలం మధు తెలిపారు. జిన్నారం మండలంలోని లక్ష్మీపతిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయంలో బుధవారం నీలం మధు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతి



హఫీజ్‌పేట్: హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని సాయిరాం కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీని డివిజన్ అధ్యక్షులు గౌతమ్‌గౌడ్, కాలనీవాసులతో కలిసి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాయిరాం కాలనీలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానన్నారు. దశలవారీగా అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాండు, బాబుగౌడ్, వెంకటేష్, జితేందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సెమీ కండక్టర్ పరిశ్రమకు ఉజ్వల భవిష్యత్

పటాన్‌చెరు టౌన్: సెమీ కండక్టర్ పరిశ్రమకు ఉజ్వల భవిష్యత్ ఉందని, 2030 నాటికి మార్కెట్ విలువ 3.1 ట్రిలియన్ డాలర్లకు పెరగనుందని సినాప్సిస్ సీనియర్ డైరెక్టర్ , సైట్ లీడర్ నరేంద్ర చెప్పారు.గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని జీ ఎలక్ట్రా, ది ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్(ఇండియా) విద్యార్థి విభాగం సంయుక్తంగా 'భారత -సాంకేతిక దశాబ్దం అనే అంశంపై బుధవారం నిర్వహించిన ఒక రోజు చర్చాగోష్ఠిలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, గీతంలోని ఈసీఈ, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాల సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన సెమీ కండక్టర్, ఎకోసిస్టమ్, సాఫ్ట్‌వేర్ చిప్స్ ద్వారా నడపబడుతోంది' అనే అంశంపై ప్రసంగించారు. మనం తాకే, అనుభూతి చెందే, ఉపయోగించే ప్రతి ఎలక్ట్రానిక్ వస్తువు సెమీకండక్టర్ పరిశ్రమపై ఆధారపడి ఉన్నాయన్నారు. వర్ధమాన ఇంజనీర్లు ఈసీఈ, ట్రిపుల్ ఈ,మెకానికల్ వంటి కోర్ ఇంజనీరింగ్ పై దృష్టి సారించాలని సూచించారు.సభాధ్యక్షత వహించిన గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి మాట్లాడుతూ, సెమీకండక్టర్ పరిశ్రమపై మనదేశం లక్షల కోట్లను వెచ్చిస్తోందని, చిప్ తయారీ, రూపకల్పనలో విద్యార్థులు పాలుపంచుకోవాలని కోరారు.

వెలిగిన వీధి దీపాలు..

సాక్షి ఎఫెక్ట్..

శేరిలింగంపల్లి: 'వెలగని స్ట్రీట్‌లైట్లు....ఇబ్బందుల్లో ప్రయాణికులు' అనే శీర్షికతో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. రైల్వే అధికారులు, జీహెచ్‌ఎంసీ అధికారులు సంయుక్తంగా వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవడంతో ప్రయాణికులు ఇబ్బంది లేకుండా రాకపోకలు సాగిస్తున్నారు. లింగంపల్లి రైల్వేస్టేషన్ 6వ ప్లాట్‌ఫారమ్‌కు వెళ్ళే రోడ్డులో బుధవారం వెలుగులు కనిపిస్తున్నాయి.గతంలో కిలోమీటరు వరకు చిమ్మచీకట్లో ప్రయాణికులు కష్టాలు పడేవారు. దీంతో సాక్షి దినపత్రికలో వార్త ప్రచురితం అవడంతో అధికారులు సమస్యను పరిష్కరించారు.

గాలిదొడ్డిలో ఈద్గవానికుంటను పూడుస్తున్న దృశ్యం



లేక్ ప్రొటెక్షన్

64 చెరువులకు ఇన్‌చార్జ్‌ల నియామకం

గచ్చిబౌలి: చెరువుల సంరక్షణకు అధికారులు కదిలారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెరువుల రక్షణకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పడంతో అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నారు. శేరిలింగంపల్లి వెస్ట్ జోనల్ పరిధిలోని శేరిలింగంపల్లి, చందానగర్, ఆర్‌సీపురం, పటాన్‌చెరు పరిధిలో 64 చెరువులకు ఇన్‌చార్జ్‌లను నియమించారు. శేరిలింగంపల్లి సర్కిల్‌లో 36, చందానగర్ సర్కిల్‌లో 23, ఆర్‌సీపురం, పటాన్‌చెరు సర్కిల్‌లో 5 చెరువులు ఉన్నాయి. తాజాగా కొందరు అధికారులను ఇన్‌చార్జ్‌లుగా నియమిస్తూ వెస్ట్ జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్ ఉత్తర్వులు జారీ చేశారు. కొద్ది రోజులుగా వారు చెరువులను సందర్శిస్తూ నివేదికలు అందజేస్తున్నారు.

ఎఫ్‌టీఎల్ హాంఫట్

రాష్ట్ర ఏర్పాటు తర్వాత చెరువులకు ఎఫ్‌టీఎల్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది. దాదాపుగా అన్ని చెరువులకు ఎఫ్‌టీఎల్ సరిహద్దులు, ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. శేరిలింగంపల్లి జంట సర్కిళ్లలో 59 చెరువులు ఉండగా, ఒక్క చెరువుకు కూడా పూర్తి స్థాయిలో ఎఫ్‌టీఎల్ ఫెన్సింగ్ కనిపించడం లేదు. కబ్జాదారులు వీటిని ధ్వంసం చేసి నిర్మాణాలు చేపట్టారు.

మచ్చుకు కొన్ని.. కబ్జా ఇలా..

- గౌలిదొడ్డి గ్రామం శివార్లలో ఈద్గవాని కుంట 5.30 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా, గత జూలైలో కొందరు ఎఫ్‌టీఎల్ పట్టాదారులు చెరువును నిలువునా పూడ్చి వేశారు. మీడియా కథనాలతో ఇరిగేషన్, జీహెచ్‌ఎంసీ అధికారులు ఈద్గవాని కుంటను సందర్శించారు. పూడ్చివేతకు పాల్పడిన వారికి రూ.1.84 కోట్లు చెల్లించాలని హుస్సేన్‌సాగర్ లేక్ డివిజన్ ఈఈ నోటీసులు జారీ చేశారు. ఆ నగదుతోనే పూడ్చివేత తొలగిస్తామని ప్రకటించారు. కానీ ఇప్పటి వరకు ఆ మట్టిని తొలగించిన దాఖలాలు లేవు.
- గోపన్‌పల్లి తండాలోని చిన్న పెద్దరువుకు గతంలోనే చేసి ఫెన్సింగ్ వేశారు. అది కూడా కనిపించడం లేదు.

కమిటీల ఏర్పాటుకు కసరత్తు

లేక్ ఇన్‌చార్జ్‌లుగా ఉన్న అధికారులు సమీప ప్రాంతాలలోని స్థానికులను సంప్రదించి లేక్ ప్రొటెక్షన్ కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుడుతున్నారు. చెరువులు కబ్జాలకు గురికాకుండా, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు చేపట్టకుండా, మట్టి, బండరాళ్ల డంపింగ్ చేయకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు.

చెరువుల రక్షణకు పకడ్బందీ చర్యలు



వెస్ట్ జోనల్ పరిధిలోని చెరువుల రక్షణకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నాం. మూడు సర్కిళ్లలో 64 చెరువులకు ఇన్‌చార్జ్‌లను నియమించారు. చెరువులు కబ్జాలకు గురికాకుండా, అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసేందుకు సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తారు.

– స్నేహ శబరీష్, కమిషనర్ వెస్ట్ జోన్



గోపన్‌పల్లి తండాలోని చెరువు ఎఫ్‌టీఎల్‌లో వెలసిన నిర్మాణాలు

శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల చెరువుల ఇన్‌చార్జ్ అధికారులు వీరే..

సర్కిల్	డివిజన్	చెరువు/కుంట	అధికారి	నంబర్
శేరిలింగంపల్లి	కొండాపూర్	దుర్గంచెరువు	డీఈఈ రమేష్	9154299723
శేరిలింగంపల్లి	కొండాపూర్	రంగలాల్‌కుంట	పి రమేష్ డీఎం	9440335574
శేరిలింగంపల్లి	కొండాపూర్	ఫారెస్ట్ లేక్	విశ్వం ఏఈ	9908017193
శేరిలింగంపల్లి	కొండాపూర్	బర్లకుంట	రవీందర్ టీపీఎస్	9849904836
శేరిలింగంపల్లి	కొండాపూర్	నీర్లచెరువు	జలంధర్‌రెడ్డి ఎస్ఎస్	8790522488
శేరిలింగంపల్లి	కొండాపూర్	రంగన్నకుంట	గోపాల్ ఎల్ఓ	9849904467
శేరిలింగంపల్లి	కొండాపూర్	బొటానికల్ లేక్	జ్యోతిర్మయి ఏఈ	9154299599
శేరిలింగంపల్లి	గచ్చిబౌలి	రామమ్మకుంట	నాగమల్లేశ్వరి	9502404545
శేరిలింగంపల్లి	గచ్చిబౌలి	చిలుకలకుంట	జి శ్రీకాంత్ సీఓ	9885204560
శేరిలింగంపల్లి	గచ్చిబౌలి	పికాక్ లేక్	రమ సీఓ	9985337071
శేరిలింగంపల్లి	గచ్చిబౌలి	గుండ్లకుంట	పద్మ సీఓ	9912074601
శేరిలింగంపల్లి	గచ్చిబౌలి	ఐఎస్‌బీ లేక్	కె విశాలక్షి డీఈఈ	9704405094
శేరిలింగంపల్లి	గచ్చిబౌలి	గున్నేరుకుంట	స్రవంతిఎస్ఈపేషి	7331186858
శేరిలింగంపల్లి	గచ్చిబౌలి	చింతలచెరువు	సి మల్లికార్జున్ఈఈ	9100910868
శేరిలింగంపల్లి	గచ్చిబౌలి	సందప్పకుంట	బి మీనా ఏఈ	7995007426
శేరిలింగంపలి	గచ్చిబౌలి	టీసీఎస్ సైనర్జీపార్కు	నికేష్ ఇరిగేషన్ ఏఈ	-
శేరిలింగంపల్లి	గచ్చిబౌలి	పోచమ్మకుంట	స్రవంతి ఏఈ	7331189448
శేరిలింగంపల్లి	గచ్చిబౌలి	చిన్నపెద్ద చెరువు	మౌనిక ఇంజనీర్	9676963754
శేరిలింగంపల్లి	గచ్చిబౌలి	మల్కంచెరువు	జగదీశ్వరుడు	7995009092
శేరిలింగంపల్లి	గచ్చిబౌలి	ఖాజాగూడ పెద్దచెరువు	డాక్టర్ నగేష్. ఏఎంఓహెచ్	9505085112
శేరిలింగంపల్లి	గచ్చిబౌలి	భగీరథమ్మచెరువు	కె మెహ్రా ఏసీపీ	9949994053
శేరిలింగంపల్లి	గచ్చిబౌలి	ఎల్లమ్మచెరువు	యూసఫ్ పాషా యూబీడీ, మేనేజర్	9440849242
శేరిలింగంపల్లి	గచ్చిబౌలి	తౌతోనికుంట	కిరణ్‌కుమార్‌రెడ్డి ఎంటమాలజీ	8008050592
శేరిలింగంపల్లి	గచ్చిబౌలి	నల్లగండ్ల చెరువు	డి శిరీష డీఈఈ	8897508190
శేరిలింగంపల్లి	గచ్చిబౌలి	మేడ్లకుంట /దేవునికుంట	సంధ్య ఎంటమాలజీ	9154831386
శేరిలింగంపల్లి	గచ్చిబౌలి	మేడికుంట విప్రాలేక్	నాగరాజు ఏఈ	9000115007
శేరిలింగంపల్లి	గచ్చిబౌలి	నానక్‌రాంకుంట	శ్రీనివాస్ ఈఈ	9849906745
శేరిలింగంపల్లి	గచ్చిబౌలి	కుడికుంట (గౌతమిలేక్)	నరేందర్‌రెడ్డి ఏఎంసీ	9959442388
శేరిలింగంపల్లి	శేరిలింగంపల్లి	మసీదుబండ లేక్	ప్రేమ్‌కుమార్ ఏఎంసీ	9515050844
శేరిలింగంపల్లి	శేరిలింగంపల్లి	చాకలివానిచెరువు	సీహెచ్‌సునీల్‌కుమార్	7331170683
శేరిలింగంపల్లి	శేరిలింగంపల్లి	గోపిచెరువు	ఆర్ రమేష్ ఏఈ	7995079760
శేరిలింగంపల్లి	శేరిలింగంపల్లి	గోసాయికుంట	రామకృష్ణారెడ్డి	9154899619
శేరిలింగంపల్లి	శేరిలింగంపల్లి	కోమటికుంట	సంజయ్	9989930217
శేరిలింగంపల్లి	శేరిలింగంపల్లి	ఈద్గవానికుంట	ప్రవీణ్ ఏఈ	9030124557
చందానగర్	మాదాపూర్	ఖానామేట్ లేక్	వి శివప్రశాంత్	7032409229
చందానగర్	మాదాపూర్	మేడికుంట గుట్టలబేగంపేట	పి.సురేష్‌కుమార్	9989930462
చందానగర్	మాదాపూర్	మీదికుంట (హఫీజ్‌పేట్)	ఎస్ ప్రశాంత్ ఏఈ	7331151746
చందానగర్	మాదాపూర్	మొందికుంట	అబ్దుల్‌బస్తీ	8121041420
చందానగర్	మాదాపూర్	కొత్తచెరువు నోవాటెల్ లేక్	డాక్టర్ బి కార్తీక్	9154295227
చందానగర్	మాదాపూర్	తుమ్మిడి కుంట	సునీల్ డీఈఈ	9154960548
చందానగర్	మియాపూర్	మీదికుంట (టీకేఎన్‌క్లేవ్ లేక్)	కృష్ణ	9989930318
చందానగర్	మియాపూర్	రామసముద్రంకుంట	బి దుర్గాప్రసాద్	9000701349
చందానగర్	మియాపూర్	రంగుల కుంట	సమీరాకటారి	9441437616
చందానగర్	మియాపూర్	పటేల్ చెరువు	ఓవిఎస్‌ఉషారాణి	8121796299
చందానగర్	మియాపూర్	పెద్దకుడిచెరువు	ఏ బాల్‌రాజ్ డీఏఓ	9849718257
చందానగర్	మియాపూర్	గుర్నాథమ్‌చెరువు	ఏ శ్రీనివాస్ ఎస్ఎస్	8008103629
చందానగర్	హఫీజ్‌పేట్	మల్లంకుంట	సి నాగరాజు	9989930299
చందానగర్	హఫీజ్‌పేట్	నాయనమ్మకుంట	రాజ్‌కుమార్ ఏసీపీ	9121240325
చందానగర్	హఫీజ్‌పేట్	రాజామహ్మద్‌కుంట	అంజయ్య ఏఈ	-
చందానగర్	హఫీజ్‌పేట్	కాయిదమ్మకుంట	బి నరేందర్‌రెడ్డి	7337318988
చందానగర్	హఫీజ్‌పేట్	ఈర్ల చెరువు	జి వీరానంద్	9100910867
చందానగర్	హఫీజ్‌పేట్	కొత్తకుంట	కెవి రాజు ఈఈ	8978025473
చందానగర్	హఫీజ్‌పేట్	మంగవాణికుంట	గణేష్ ఎంటమాలజీ	8008050574
చందానగర్	చందానగర్	బక్షికుంట	ఎం గిరి	9000230023
చందానగర్	చందానగర్	లింగంకుంట	సంతోష్‌కుమార్ ఏఈ	7337364212
చందానగర్	చందానగర్	పెద్దచెరువు (గంగారం)	జి రమేష్‌కుమార్	9989930200

విద్యుత్ అధికారుల పర్యటన



మాతృశ్రీనగర్ కాలనీలో సమస్యలను పరిశీలిస్తున్న ఎస్ఈ వెంకన్న

హఫీజ్‌పేట్: మాదాపూర్ డివిజన్ పరిధిలోని హఫీజ్‌పేట్ విద్యుత్ సెక్షన్ మాతృశ్రీనగర్ కాలనీలో బుధవారం సైబర్‌సిటీ ఎస్ఈ వెంకన్న పర్యటించారు. కాలనీలో విద్యుత్ సమస్యలను పరిశీలించారు. విద్యుత్ సమస్యలు తలెత్తితే తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో హఫీజ్‌పేట్ ఏడీఈ శ్యాంప్రసాద్, ఏఈ ఇంద్రసేనారెడ్డి, కాలనీవాసులు నాగరాజు, శ్రీనివాస్, సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

నేతాజీనగర్‌లో మహిళలకు పోటీలు



శేరిలింగంపల్లి: మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా శేరిలింగంపల్లి నేతాజీ నగర్‌లో మహిళలకు పలు పోటీలు నిర్వహించారు. మహిళా సంఘం నాయకురాలు కుమారి ఆధ్వర్యంలో మ్యూజికల్ చైర్, లెమన్ స్పూన్, టేబుల్ కప్ పోటీలు నిర్వహించారు. విజేతలకు త్వరలో బహుమతులను అందజేస్తామని కుమారి తెలిపారు. పోటీల్లో పార్వతి, మౌనిక, రజని, బేబీ, పుష్ప ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచినట్లు తెలిపారు.

మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్‌ను సన్మానించిన సభ్యులు



రాయదుర్గం: రాష్ట్రంలో మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుపై మున్నూరు కాపు ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. శాసనసభ ప్రాంగణంలో వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్‌ను బుధవారం అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం జంగయ్య, సభ్యులు శ్రీనివాస్, చంద్రప్రకాశ్, ఇతర సభ్యులు కలిసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ల ఏర్పాటుతో చేయూత

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రఘునాథ్‌యాదవ్

గచ్చిబౌలి: బలహీనవర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్రంలో కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం చేయడం హర్షణీయమని పార్టీ రాష్ట్ర నాయకుడు రఘునాథ్‌యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ల ఏర్పాటుతో ఆయా వర్గాల వారికి చేయూత అందించే అవకాశం కలుగుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులు ప్రారంభం



డ్రైనేజీ పైప్‌లైన్ల పనులను ప్రారంభించిన కార్పొరేటర్ శిరీష తదితరులు

మూసాపేట: బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నంబర్ 2, విజయదుర్గ సెంటర్ వద్ద భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను కార్పొరేటర్ పగుడాల శిరీష బాబూరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ ప్రాంతాల్లో వర్షాకాలంలో తరచూ మురుగు నీరు పొంగుతోందని, సమస్య పరిష్కారం కోసం భూగర్భ డ్రైనేజీ లైన్ల పనులను ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ కుమారి వైష్ణవి, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, నాయకులు వెంకటేష్, పవన్‌కుమార్, సుభాష్‌గౌడ్, ఆరోగ్యరెడ్డి, భాస్కర్‌రావు పాల్గొన్నారు.

లారీ కింద పడి డెలివరీ బాయ్ మృతి



ఆంజనేయులు కాళ్లు ఛిద్రమైన దృశ్యం

గచ్చిబౌలి: వెనక నుంచి వస్తున్న లారీ కింద పడి ఓ జెప్టో డెలివరీ బాయ్ దుర్మరణం పాలైన సంఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీజారెడ్డి తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణ్‌పేట జిల్లా, మద్దూర్ మండలం, రేనినట్ల గ్రామానికి చెందిన ఎరుకల ఆంజనేయులు(26) లంగర్ హౌస్‌లో నివాసం ఉంటున్నాడు. జెప్టోలో డెలివరీ బాయ్‌గా చేస్తున్న ఆంజనేయులు మంగళవారం మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో బైక్‌పై గచ్చిబౌలి జంక్షన్ నుంచి మెహిదీపట్నం వైపు వెళుతుండగా గచ్చిబౌలిలోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ముందు వెనక నుంచి ఆక్సిజన్ సిలిండర్ల లోడ్‌తో వస్తున్న లారీ కిందపడ్డాడు. ముందు చక్రాలు రెండు కాళ్లపై నుంచి వెళ్లడంతో ఛిద్రమయ్యాయి. వెంటనే కేర్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి బేగంపేట్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సాయంత్రం 4 గంటలకు మృతి చెందాడు. ముందు వాహనాన్ని తప్పించబోయి పడిపోయాడా లేక లారీ ఢీ కొందా అనేది తెలియాల్సి ఉంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బైక్‌ను వాహనం ఢీకొన్న ఘటనలో..

- చికిత్స పొందుతూ ఒకరు మృతి
- మరో యువకుడికి తీవ్ర గాయాలు

పటాన్‌చెరు టౌన్: గుర్తుతెలియని వాహనం బైకును ఢీ కొట్టిన ఘటనలో యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందగా, మరో యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన బీడీఎల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఎస్ఐ శివకుమార్ కథనం ప్రకారం... ఒరిస్సా రాష్ట్రానికి చెందిన తాయతి బాయాక్ బేరియా(22), అతడు స్నేహితుడు సామ్యతో కలసి బతుకుదెరువు కోసం కంది మండల పరిధిలోని ఇంద్రకరణ్ గ్రామానికి వచ్చి పాశమైలారం పారిశ్రామికవాడలో ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నారు.ఈ క్రమంలో మంగళవారం రాత్రి కూరగాయలు కొనేందుకు ఇస్నాపూర్ వెళ్లి తిరిగి ఇంద్రకరణ్‌కు వస్తుండగా పాశంమైలారం పారిశ్రామికవాడలో మైలాన్ కంపెనీ సమీపంలో గుర్తుతెలియని వాహనం వీరి బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన తాయతి బాయాక్ బేరియాను చికిత్స కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు, మరో యువకుడు సామ్యను చికిత్స కోసం ఇస్నాపూర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాయాక్ బేరియా(22) బుధవారం మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

16 కార్పొరేషన్‌ల ఏర్పాటు చరిత్రాత్మక నిర్ణయం



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నీలం మధు ముదిరాజ్

పటాన్‌చెరు టౌన్: 16 కులాలకు కార్పొరేషన్‌ల ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు. దీనిపై హర్షం వ్యక్తం చేస్తూ చిట్కుల్‌లోని క్యాంపు కార్యాలయంలో రేవంత్‌రెడ్డి చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ.. ముదిరాజ్ కులస్తుల చిరకాల స్వప్నమైన ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటుతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. ముదిరాజ్‌లంతా పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యాదయ్య, రాములు, వెంకటేష్, మురళి, కృష్ణ, ప్రభు, గోపాల్, అశోక్ ,కార్యకర్తలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

ఆయా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ..

జిన్నారం(పటాన్‌చెరు): రాష్ట్రంలో కొత్తగా 16 కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంతో ఆయా సంఘాల నాయకులు బుధవారం జిన్నారంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ముదిరాజ్ సంఘం, మత్స్య సహకార సంఘాల నాయకులు సీఎంకు కృతజతలు చెప్పారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్‌కు అండగా ఉండాలని సంఘాల నాయకులు తీర్మానం చేశారు. నాయకులు శ్రీనివాస్, మహేష్, సత్యనారాయణ, నర్సింహ, గణేష్ పాల్గొన్నారు.

ముగిసిన అంతర్ కళాశాలల పోటీలు

ఏజీవర్సిటీ: ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మూడు రోజులుగా కొనసాగుతున్న అంతర్ కళాశాలల పోటీలు బుధవారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి హాజరైన రిజిస్ట్రార్ వెంకటరమణ, యూనివర్సిటీ అబ్జర్వర్ త్రివేణి మాట్లాడుతూ పోటీలలో పాల్గొనడం వల్ల విద్యార్థుల మధ్య స్నేహ సంబంధాలు పెరుగుతాయన్నారు. పోటీల్లో రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఓవరాల్ చాంపియన్ షిప్ కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యుడు నరేందరెడ్డి, పీజీ డీన్ ఆఫ్ స్టడీస్ డాక్టర్ అనిత, విజయలక్ష్మి, ఇతర అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఓవరాల్ చాంపియన్ రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు

ఆలయ ముఖ ద్వారం ప్రారంభం



కూకట్‌పల్లి: చిత్తారమ్మ ఆలయ ముఖ ద్వారాలను బుధవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తులసిరావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నివాళి



హఫీజ్‌పేట్: తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతిని పురస్కరించుకొని బుధవారం హఫీజ్‌పేట్ కుమ్మరి బస్తీలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళుర్పించారు. కార్యక్రమంలో కుమ్మర సంఘం అధ్యక్షులు కైతాపురం వెంకటేష్, సంఘం సలహాదారు సందపేట్ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కైతాపురం జితేందర్, సురేష్, రమేష్, నరహరి, శ్రీశైలం, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీపీ ప్లాంట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి: నియోజకవర్గంలోని ఫతేనగర్, బాలాజీనగర్ డివిజన్‌లలోని రెయిన్‌బో విస్తా, ములకత్వ చెరువు వద్ద చేపట్టిన మురుగునీటి శుద్ధి కేంద్రాల (ఎస్టీపీ) నిర్మాణ పనులను బుధవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత సీఎం కేసీఆర్ దాదాపు రూ.400 కోట్ల నిధులు కేటాయించడంతో ఫతేనగర్, బాలాజీనగర్‌లో మురుగునీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటవుతున్నాయన్నారు. ప్రస్తుతం వీటి నిర్మాణాలు ప్రస్తుతం పూర్తి కావొచ్చాయని.. ఇవి అందుబాటులోకి వస్తే చెరువు, నాలాలోకి మురుగు నీరు వచ్చే అవకాశం లేదన్నారు. ఫతేనగర్‌లోని ఎస్టీపీ ప్లాంట్‌కు వెళ్లే రహదారి విస్తీర్ణం పెంచాలని అధికారులకు సూచించారు. అదే విధంగా కాముని చెరువు వద్ద స్థల సేకరణ కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పండాల సతీశ్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, పగుడాల శిరీష బాబురావు, మాజీ కార్పొరేటర్ బాబురావు, డివిజన్ అధ్యక్షుడు భిక్షపతి, ప్రభాకర్ గౌడ్, అధికారులు పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలి

డిప్యూటి కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న జోన్ ఎస్‌డబ్ల్యూఎం డిప్యూటీ కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి

శేరిలింగంపల్లి: స్వచ్ఛ ఆటోల ద్వారా ఇళ్లు, షాపుల నుంచి చెత్తను సేకరించాలని శేరిలింగంపల్లి జోన్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ డిప్యూటి కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం శేరిలింగంపల్లి సర్కిల్ శానిటేషన్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ చెత్తను రోడ్లపై వేయకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. శానిటేషన్‌పై ఫిర్యాదులు వస్తే 24 గంటల్లోగా పరిష్కరించాలని ఆదేశించారు. తడి, పొడి చెత్తపై అపార్టుమెంట్ల వాసులకు అవగాహన కల్పించాలని, ఎస్ఎఫ్ఏలు బాధ్యత తీసుకోవాలన్నారు. గార్బేజ్ వనరబుల్ పాయింట్స్‌ను గుర్తించి 15 రోజుల్లో వాటిని తొలగించాలని, లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్కిల్ ఉప వైద్యాధికారి నగేష్ నాయక్, శానిటరీ సూపర్‌వైజర్ జలంధర్‌రెడ్డి, ఎస్ఆర్‌పీలు, ఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు.